# గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవద్దు

## ఇసుక క్వారీలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి.

మంగపేట,జూన్18,హైదరాబాద్ మిర్రర్

గిరిజన ఇసుక సొసైటీల ద్వారా ఉపాధి పొందుతూ ఆర్థిక పురోగతి వైపు అడుగులు వేస్తున్న గిరిజనుల అభివృద్ధిని కేటీఆర్ అడ్డుకోవద్దని ములుగు జిల్లా గిరిజన సంఘాల నాయకులు అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన ఇసుక దోపిడీ గురించి మాట్లాడని కేటీఆర్ నేడు ప్రజా ప్రభుత్వంలో అక్రమాలకు తావు లేకుండా గిరిజనుల అభివృద్ధికి ఉపయోగపడుతున్న గిరిజన ఇసుక క్వారీలపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పేద ప్రజలకు ఉపాధిని ఇస్తున్న ఇసుక క్వారీలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.డబుల్ బెడ్‌రూమ్ ఇసుక పేరుతో ఎంత దోపిడీ జరిగిందో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని వ్యాపారం చేయించి గిరిజన సొసైటీలకు రావాల్సిన బిల్లులు కూడా ఇవ్వకుండా జరిగిన అన్యాయానికి మీరు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.ఆధారాలు లేకుండా, పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేసి వేలాది మంది ఉపాధిపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని లేకుంటే రాజకీయాలలో మీరు ప్రతిపక్షంలో ఉన్న స్థానం కూడా కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో ఎస్ఐఆర్ అవగాహన సదస్సు

## - కేటీఆర్ కార్యక్రమ విజయానికి కార్యాచరణ రూపొందించిన గులాబీ నాయకత్వం

హైదరాబాద్ మిర్రర్: బాలాపూర్ ప్రతినిధి

జూన్18 :- మహేశ్వరం నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రకారంగా నిర్వహించనున్న అవగాహన సదస్సు కార్యక్రమానికి సంబంధించి ముఖ్య నాయకుల సమావేశంగురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సమావేశంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్య నాయకులకు దశ దిశను నిర్దేశించారు.అలాగే ఎస్ఐఆర్ ప్రకారంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, బీఎల్ఏల కార్యచరణ, సభ నిర్వహణ, ప్రజల సమీకరణ, బాధ్యతల పంపిణీ మరియు సమన్వయంపై నాయకులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమ వేదికగా సమయాది రెడ్డి గార్డెన్ వద్ద నిర్వహించనున్న సభ ఏర్పాట్లపై కూడా సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శంకర్ కుటుంబానికి అండగా ఉంటాం

మంగపేట, జూన్ 18,హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు మలికంటి శంకర్ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యడ్లపల్లి నరసింహారావు,జిల్లా యూత్ నాయకులు బాడిశ నాగ రమేష్ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన మలికంటి శంకర్ కుటుంబాన్ని గురువారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనంతరం రూ, 45,000 నగదును ఆర్థిక సాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియా శీలక పాత్ర పోషిస్తూ టిఆర్ఎస్ పార్టీలో ఎన్నో ఎనలేని సేవలు చేసిన మలికంటి శంకర్ ను తెలంగాణ శంకర్ గా స్థానికంగా పిలిచే వారని ఆయన సేవలు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు బండ్ల మధు ప్రసాద్, పోదా,వెంకట్రావు,చదలవాడ సాంబశివరావు,సయ్యద్ హుస్సేన్,కర్రి శ్రీను,వసంత రెడ్డి,పల్లికొండ నరసింహారావు, నిమ్మగడ్డ ప్రవీణ్,ఎండి కౌసర్ పాషా,రాయ సాహెబ్,కర్రి శ్యాంబాబు, కోడె రాము,ముళ్ళపూడి సత్యనారాయణ, కిరీటం, విశ్వేశ్వరరావు,మద్దిపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.



# బాలాపూర్ బొడ్రాయి దేవత ఉత్సవాలకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

హైదరాబాద్ మిర్రర్: బాలాపూర్ ప్రతినిధి

జూన్18 :- మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ 62వ డివిజన్‌లో బాలాపూర్ గ్రామంలో ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభమవుతున్న శ్రీ బొడ్రాయి దేవత ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి ,జూకంటి సురేష్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, పాండు, విజయ్, శ్రీనివాస్ యాదవ్, సాంబశివ, కుమార్ గౌడ్, తదితరులు పాల్గొని ఉత్సవాలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ని ఆహ్వానించారు.ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# చంచల్గూడా జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ మిర్రర్ బాలాపూర్ ప్రతినిధి

జూన్18 :- కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులో అరెస్టై జైలు లో ఉన్న మాజీ శాసనసభ్యులు .బాల్క సుమన్ ని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల పక్షాన ఆ ప్రాంత ప్రజల కొరకు ఆ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేయటం ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది అని తెలిపారు. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టి అణిచివేయాలని చూసినా ప్రశ్నించడం ఆగదని తెలిపారు.. అదేవిధంగా మీరు చేస్తున్న కుంభకోణాలన్ని బయటపెడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు . అర్కల కామేష్ రెడ్డి సీనియర్ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్వి నాయకులు .రమన్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు




# భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి

బత్తిని సహదేవ్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



వలిగొండ జూన్ 18 (హైదరాబాద్ మిర్రర్)

భావి భారత ప్రధాని యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగే జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ భారతదేశానికి తమ జీవితాన్ని అంకితం చేసి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన సోనియమ్మ కుమారుని జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలో జరుపుకొని మండల కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 18(హైదరాబాద్ మిర్రర్):



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వర్ధశీ సాయిలు కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా వారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్లురి శివ, పందుల యాదగిరి గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



### యాప్‌లో తప్పుడు ఫొటోలతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది

# మాయాజాలం..

## నిజాంపేట్ ఫిర్యాదుపై జగద్గిరిగుట్ట ఫొటో అప్‌లోడ్!

నిజాంపేట్, జూన్ 18 (హైదరాబాద్ మిర్రర్):

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీవెన్స్ యాప్‌ల నిర్వహణను కొందరు అధికారులు, సిబ్బంది అభాసుపాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిశీలించి పరిష్కరించాల్సింది పోయి, ఎక్కడో కూర్చొని తప్పుడు ఫొటోలను అప్‌లోడ్ చేస్తూ ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్న ఉదంతం నిజాంపేట్ పరిధిలో వెలుగుచూసింది. దీనిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


### అసలేం జరిగిందంటే?

నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ పరిధిలో రోడ్డును ఆక్రమించి అక్రమంగా కార్ పార్కింగ్ షెడ్ నిర్మించారంటూ స్థానిక పౌరుడు గత జూన్ 10వ తేదీన మై గ్రీవెన్స్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. రోడ్డు ఆక్రమణల విభాగం కింద నమోదైన ఈ ఫిర్యాదు టౌన్ ప్లానింగ్ అధికారికి కేటాయించబడింది. సమస్యకు సంబంధించిన స్పష్టమైన ఫొటోలను కూడా ఫిర్యాదుదారుడు యాప్‌లో జతపరిచారు.

### జగద్గిరిగుట్ట ఫొటోతో చేతులు దులుపుకున్నారు!

అయితే, ఈ ఫిర్యాదుపై క్షేత్రస్థాయికి వచ్చి చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. నిజాంపేట్‌లోని ప్రగతి నగర్ లొకేషన్‌కు కనీసం రాకుండానే, ఎక్కడో జగద్గిరిగుట్ట ప్రాంతంలో తీసిన ఒక స్పష్టత లేని ఫొటోను జూన్ 18 రాత్రి సమయంలో యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఫిర్యాదును పరిష్కరించకుండానే, తప్పుడు లొకేషన్ వివరాలతో కూడిన ఫొటోలను చూపిస్తూ ఉన్నతాధికారుల కళ్లుగప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ?రోడ్డుపై నిర్మించిన అక్రమ షెడ్ వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ఇలాంటి బాధ్యతారహితమైన టౌన్ ప్లానింగ్ సిబ్బంది తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్న సదరు సిబ్బందిపై తక్షణమే విచారణ జరిపి, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రగతి నగర్‌లోని రోడ్డు ఆక్రమణలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.




# మంత్రాల చెరువు దుస్థితిపై బిజెపి ఆందోళన

## అభివృద్ధి అంటే సబితమ్మ.. సబితమ్మ అంటే అభివృద్ధి" అంటున్న వారికి బీజేపీ నేతల ప్రశ్నలు




హైదరాబాద్ మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్18 :-

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ సర్కిల్-60 డివిజన్ పరిధిలో ఉన్న మంత్రాల చెరువు అభివృద్ధి పనులపై బీజేపీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.5 కోట్ల నిధులతో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టారని, ఆ పనులకు అప్పటి బిఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు కి కాంట్రాక్ట్ ఇచ్చారని ఆరోపించారు. ఆ పనులు నాణ్యత లేకుండా జరిగాయని, ప్రస్తుతం చెరువులో గుర్రపుడెక్క విస్తరించి వాకర్లకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను సందర్శించి పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కేవలం కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు.అభివృద్ధి అంటే సబితమ్మ.. సబితమ్మ అంటే అభివృద్ధి" అని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులకు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. మంత్రాల చెరువు పరిస్థితిని చూసి కూడా అభివృద్ధి జరిగిందని ఎలా చెప్పగలరని నిలదీశారు.అలాగే, టీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు అరికల కామేష్ రెడ్డి ఇటీవల చెరువు వద్దకు వెళ్లి అభివృద్ధి జరగలేదంటూ ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. ముందుగా తన హయాంలో చేపట్టిన చెరువు అభివృద్ధి పనుల నాణ్యతపై సమాధానం చెప్పాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను పరిష్కరించే దిశగా దృష్టి సారించాలని విజయలక్ష్మి రాజు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మీర్పేట్ అధ్యక్షుడు తులసి ముఖేష్, జనరల్ సెక్రెటరీ సిద్దాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు, జగన్ ముదిరాజ్, ప్రభాకర్, కసిరాం, మల్లికార్జున్,దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

